

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం,4 అక్టోబర్ 2025

8 పేజీలు


## పుష్కర పనుల అంచనాలను సహేతుకంగా

# రూపొందించండి

- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి
- నగరపాలక సంస్థ అధికారులతో సమీక్ష



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** గోదావరి పుష్కరాలు -2027 నిర్వహణకు సంబంధించి నగరపాలకసంస్థతరపునప్రతిపాదనలను సహేతుకంగా రూపొందించి నివేదించాలని జిల్లా కలెక్టర్, కమిషనర్ కీర్తిచేకూరిసూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో శుక్రవారంసమీక్షనిర్వహించారు.తొలుత21 రహదారుల విస్తరణకు సంబంధించి రోడ్డు డెవలప్మెంట్ ప్లాన్ ను సిద్ధం చేసుకో వాలని సూచించారు. ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా ముందుగా కోరుకొండ రోడ్డు, ఈస్ట్ రైల్వే స్టేషన్ రోడ్డు, మోరంపూడి జంక్షన్ నుంచి శ్యామలా టాకీస్ వరకురహదారివిస్తరణపనులను చేపట్టవలసిన ఆవశ్యకత ఉందన్నారు.మంచినీటి సరఫరాకు సంబంధించి ప్రతీరోజు పరీక్షలు చేయాలని.. అలాగే ప్రైవేట్ వాటర్ ప్లాంట్‌ల వద్ద కూడా టెస్టులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరంపుష్కరపనులపై సమీక్షించారు. క్రౌడ్ మేనేజ్మెంట్, ఘాట్ల అభివృద్ధి, ట్రాఫిక్ మళ్లింపు, రహదారుల అభివృద్ధి వంటి అంశాలపై రూపొందించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై సమావేశంలో చర్చించారు.కేవలం పుష్కరాల పేరుతో తాత్కాలిక ఏర్పాట్లు చేయకుండా శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని నిర్ణయించారు. దీర్ఘకాలిక విధానంలో రహదారుల విస్తరణ, మౌలిక వసతుల కల్పన, పర్యాటకంగా నగరాన్ని అభివృద్ధి పరిచేం దుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గత పుష్కరాల దృష్ట్యా.. ఈసారి భక్తులకు సరిపడా వసతి సదుపాయాల కోసం పాఠశాలలు,కళ్యాణ మండపాలు, హోటళ్లు,గెస్ట్‌హౌస్‌లు చూడాలన్నారు. అలాగే ప్రతి పుష్కర ఘాట్ వద్ద పబ్లిక్ అడ్రసింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సమావేశంలో అడిషనల్ కమిషనర్ పి.వి.రామ లింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ,

- తరువాయి 2లో..




## సాధారణ విద్యార్థులను అసాధారణంగా

# తీర్చిదిద్దడమే ధ్యేయం

- పెద్దాపురంలో 'శ్రీ అగస్త్య' సిఓ స్కూల్
- బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే తనయుడు రంగనాగ్, రాజా సూరిబాబురాజు

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** పాఠశాల, కళాశాలలను స్థాపించిన అనతికాలంలోనే ఉభయగోదావరి జిల్లాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన 'శ్రీ అగస్త్య' విద్యాసంస్థలు పెద్దాపురం మరియు సామర్లకోట పట్టణాలలోని విద్యార్థులకు కాన్సెప్ట్ ఓరియంటేషన్ (సిఓ)ను మరింత దగ్గర చేసేందుకు గాను పెద్దాపురంలో తన ఐదవ బ్రాంచ్‌ను ప్రారంభిస్తుంది. విజయదశమిని పురస్కరించుకునిపెద్దాపురం అయోధ్యనగర్ లో ప్రారంభించనున్న 'శ్రీ అగస్త్య' పాఠశాల బ్రాంచ్‌కు సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తనయుడు రంగనాగ్, పెద్దాపురం మాజీ మున్సిపల్ ఛైర్మన్ & టిడిపి పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజా సూరిబాబురాజులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. సందర్భంగా ముఖ్యఅతిథి రంగనాగ్ మాట్లాడుతూ కాకినాడలో నాలుగు బ్రాంచ్‌లతో మూడు సంవత్సరాలలోనే ఐఐటి, ఎన్ఐటి, ఈఏపిసెట్‌లతో పాటు నీట్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన 'శ్రీ అగస్త్య' పెద్దాపురంలో ప్రారంభం కానుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 'శ్రీ అగస్త్య' పెద్దాపురం బ్రాంచ్ విజయవంతంగా ముందుకు సాగి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.మరో ముఖ్యఅతిథి రాజా సూరిబాబురాజు మాట్లాడుతూ సాధారణ విద్యార్థులుసైతంఐఐటి, నీట్‌లలో విజయం సాధించేలా కాన్సెప్ట్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను అవలంభించడం ద్వారా ఈఉత్తమ ఫలితాల సాధనకు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు.ఆత్మ విశ్వాసం పెంచే మెంటారింగ్ సిస్టమ్‌తో పాటు ఆడియో విజువల్

- తరువాయి 2లో..

## రైతులకు మేలు చేసేలా

# జీఎస్టీ 2.0

- బెటర్ అండ్ సింపుల్‌గా నూతన జీఎస్టీ
- ఆనందోత్సాహంలో అన్నదాతలు
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** నూతన జీఎస్టీ సూపర్ సేవింగ్స్, జీఎస్టీ బెటర్ అండ్ సింపుల్ తో రైతాంగానికి పలు ప్రయోజనాలు కలగనున్నాయని, జీఎస్టీ తగ్గింపు ద్వారా రైతాంగానికి ఉపయోగపడే ట్రాక్టర్లు, యంత్ర సామగ్రి, స్పేర్ పార్టులు అందుబాటులో ధరల్లో లభిస్తున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం రైతులు జీఎస్టీ 2.0 పై ఆనందం వ్యక్తం చేస్తూ గోపాలపురం నుంచి రావులపాలెం వరకూ ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. రావులపాలెంలో ఆర్యాలీ ముగింపు

- తరువాయి 2లో..



## రైతులకు లాభం - కుటుంబాలకు ఆదా

-సూపర్ జీఎస్టీ
సూపర్ సేవింగ్స్ రైతులకు అవగాహన ర్యాలీ
పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** జీఎస్టీ తగ్గింపుతో వ్యవసాయ రంగంలో చేకూరిన ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు జగ్గంపేటవ్యవసాయ సహాయసంచాలకులుకార్యాలయంవద్ద నిర్వహించిన సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ ప్రారంభించిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ.ముందుగా వ్యవసాయ కార్యాలయానికి చేరుకున్న నెహ్రూకు ఘనంగా స్వాగతం పలికి టాక్టర్లు, విత్తనాలు, ఎరువులు, మోటర్ స్పేర్స్‌తో అక్కడ ఏర్పాటు చేసిన వ్యవసాయ పరికరాల ఎగ్జిబిషన్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు.అనంతరం తాళ్లూరు గ్రామానికి చెందిన రైతు గ్రూప్ కు సబ్సిడీ ద్వారా మంజూరైన

- తరువాయి 2లో..

## జిఎస్టీ సంస్కరణల వలన కలుగుతున్న లబ్ధిపై ప్రజలను

# చైతన్యపరచాలి



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** పేద, మధ్యతరగతి ప్రజలు వినియోగించే వస్తువుల పై ప్రభుత్వం తగ్గించిన జిఎస్టీ వల్ల చేకూరుతున్న లాభాల గురించి ప్రజలందరికీ అవగాహన కల్పించి సేవింగ్స్, ఆర్థిక ప్రయోజనాలను సమగ్రంగా పొందేలా చైతన్యపరచాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి కోరారు.
ఎన్డీఏ ప్రభుత్వం జిఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా తగ్గించిన జిఎస్టీ స్లాబ్‌ల ద్వారా వివిధ వర్గాల, రంగాల ప్రజలకు చేకూరుతున్న ఆర్థిక ప్రయోజనాలపై రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అక్టోబరు 19వ తేదీ వరకూ 4 వారాల పాటు జిల్లాలో సూపర్ జిఎస్టీ-సూపర్ సేవింగ్స్

- తరువాయి 2లో..

# జిఎస్టీ సంస్కరణల వలన కలుగుతున్న లబ్దిపై ప్రజలను చైతన్యపరచాలి

**మొదటిపేజి తరువాయి**

అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రెండవ వారం కార్యక్రమాలుగా శుక్రవార కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిఎస్టీ తగ్గింపుతో ధరలు గణనీయంగా తగ్గిన వ్యవసాయ, అనుబంధ రంగాల్లో వినియోగించే పనిముట్లు, యంత్రాల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల శ్రీనివాస్, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్, కర్రిపద్మశ్రీ,కాకినాడ పట్టణశాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా,జిఎస్టి జాయింట్ కమిషనర్ శ్రీలతలతో కలిసి ప్రారంభించారు.అలాగే ప్రదర్శనలో ఉంచిన వ్యవసాయ పరికరాలు, యంత్రాలను పరిశీసించి వాటిపై జీఎస్టీ తగ్గింపు వల్ల ధరలు ఏమేరకు తగ్గాయో అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రైతులు వినియోగించే వివిధ కంపెనీల ట్రాక్టర్ల ధరలు 40 వేల నుండి లక్షా 50 వేల వరకూ తగ్గడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ ఇది వ్యవ్యసాయ రంగానికి, దేశ ప్రగతికి ఎంతో దోహదం చేస్తుందని హర్షం వ్యక్తం చేసారు.అనంతరం కాకినాడ కలెక్టరేట్‌లోని గౌతమి సమావేశ మందిరంలో నిర్వహించిన రైతులు, అనుబంధ రంగాల వారికి జిఎస్టీ తగ్గింపు గురించి సూపర్ జిఎస్టీ–సూపర్ సేవింగ్స్ అంశంపై వ్యవసాయ, జిఎస్టీ శాఖల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధ్యక్షతన అవగాహనా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కారక్యక్రమాల ద్వారా తగ్గిన జిఎస్టీ శాతాలపై పేద, మధ్య తరగతి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆయన అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. వ్యవసాయ యంత్రాలపై గతంలో ఉన్న జిఎస్టిని 12 శాతం నుండి ఐదు శాతంకి తగ్గించడం జరిగిందని తద్వారా రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడి ఆదాయం రెట్టింపు అవుతుందని ఆయన అన్నారు. వ్యవసాయ ట్రాక్టర్లకు గతంలో 12 శాతం జీఎస్టీ ఉండగా ఇప్పుడు దానిని 5 శాతానికి తగ్గించారని, టాక్టర్ టైర్లకు గతంలో 18 శాతం జీఎస్టీ ఉండగా ఇప్పుడు దానిని 5 శాతం తగ్గించడం జరిగిందని, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలపై గతంలో 12 శాతం జీఎస్టీ ఉండగా దానిని 5 శాతం వరకు తగ్గించడం జరిగిందని, వ్యవసాయ యంత్రాలకు గతంలో 12 శాతం జీఎస్టీ ఉండగా ఇప్పుడు 5 శాతం తగ్గిందన్నారు. అలాగే డ్రోన్లకు గతంలో 18 శాతం జీఎస్టీ ఉండగా ఇప్పుడు ఐదు శాతం జీఎస్టీ తగ్గిందన్నారు. ఆక్వా కల్చర్ పరికరాలు, 12 రకాల బయో పెస్టిసైడ్స్‌పై గతంలో 12 శాతంగా ఉన్న జీఎస్టీ ఇప్పుడు ఐదు శాతానికి తగ్గిందన్నారు. పాల క్యాన్లపై గతంలో 12 శాతం జీఎస్టీ ఉండగా దానిని ఐదు శాతంకు తగ్గించారని, తద్వారా పాడి రైతులకు ఎంతో మేలు జరిగి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు వ్యవసాయ, అనుబంధ రంగాల రైతులు అందరికీ తగ్గిన ఈ ధరలప అవగాహన కల్పించి పేద మధ్యతరగతి ప్రజలు జీఎస్టీ తగ్గింపు లబ్ది పొందేలా చైతన్యవంతులను చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. తదుపరి జిఎస్టీ జాయింట్ కమీషనర్ శ్రీ లక్ష్మి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జిఎస్టీ 2.0 ద్వారా తగ్గించిన జిఎస్టీ స్లాబులు వల్ల అల్పాదాయ వర్గాలకు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, వ్యాపారులకు కలుగుతున్న ఆర్థిక ప్రయోజనాలపై గత నెల 26 నుండి అక్టోబరు 19వ తేదీ వరకూ నాలుగు వారాలపాటు అవగానా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మొదటివారం ఇంట్లో వినియోగించే నిత్యావసర వస్తువులు ధరల పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, ప్రస్తుతం 2వ వారం వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించి వస్తువులపై, విద్యా, పారిశ్రామిక సంబంధమైన వస్తువులపై, ద్విచక్ర, కార్లు వంటి వాహనాలపై ఒకొక్క వారం ఒకొక్క అంశాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే 3వ వారం విద్య, జీవిత బీమా, ఎలక్ట్రానిక్స్, ఎంప్లాయిమెంట్ రంగాలపైన, 4వ వారం పర్యాటక మందులు రవాణా, రెన్యువ బుల్ ఎనర్జీ, మనుఫ్యాక్చరింగ్ & ఆటోమొబైల్స్ వాటిపై అవగాహన ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

అనంతరం రాజ్య సభ సభ్యులు సానా సతీష్ బాబు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం జిఎస్టీ తగ్గిస్తూ చేపట్టిన సంస్కరణలు దేశ ప్రగతిలో విప్లవాత్మక మార్పులు ఆవిష్కరించనున్నాయన్నారు. తగ్గిన జిఎస్టీ ప్రయోజనాలు అన్ని వర్గాల, రంగాల ప్రజలకు అందుతాయని ముఖ్యంగా పేద, దిగువ మధ్యతరగతి ప్రజలకు వినియోగ వస్తువులు, నిత్యావసరాలపై నెలకు దాదాపు 2 వేల వరకూ ఆదా అవుతుందని, వారి జీవన ప్రమాణాలు మెరుగౌతాయని హర్షం వ్యక్తం చేసారు.

కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్రంలో ప్రజలకు దాదాపు 8 వేల కోట్ల రూపాయల మేరకు సేవింగ్స్ మిగులుతుందని, 99 శాతం చిన్న, మధ్యతరహా వ్యాపారాలు, పరిశ్రమలు లబ్దిపొంది మరింత విస్తరిస్తాయని తెలిపారు. జిఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు ప్రజలకు సక్రమంగా అందేలా నేషనల్ యాంటీ ప్రోఫెటింగ్ కమిటీల్ పర్యవేక్షిస్తాయన్నారు.

కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ జిఎస్టీ తగ్గింపు వల్ల చిన్న, పెద్ద, పేద, ధనిక తేడాలలు లేకుండా ప్రజలందరికీ ప్రయోజనం కల్పిస్తుందని, ఇది ఎన్డీఏ, కూటమి ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన కానుక అన్నారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ దేశంలో ఇప్పటి వరకూ వస్తువుల ధరలు పైకి పెరగడమే చూసానని, జిఎస్టీ సంస్కరణలతో ధరలు తగ్గడం దేశ చరిత్రలోనే ఎన్డీఏ ప్రభుత్వం ఆవిష్కరించిన అపురూప ఘట్టమన్నారు. తగ్గిన ధరల ప్రయోజనం ప్రజలందరూ పొందేలా ప్రభుత్వ అవగాహనా కార్యక్రమాలతో పాటు, మౌఖిక ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టాల్సి ఉందన్నారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు ప్రసంగిస్తూ జిఎస్టీ తగ్గింపు ద్వారా ఎన్డీఏ ప్రభుత్వం అందించిన సూపర్ సేవింగ్స్ ప్రయోజనాలపై విస్తృత ప్రచారం కల్పించడం ద్వారా అందరూ లబ్దిపొందేలా చైతన్య పరచాలని కోరారు.

ఈ సదస్సులో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిఎస్టీ డిప్యూటీ కమీషనర్ తోట లలిత, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయకుమార్, వ్యవసాయ, అనుబంధ రంగాల రైతులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, డిసిసిబి ఛైర్మన్ జిఎస్టీ తగ్గింపుతో గణనీయంగా తగ్గిన ధరల బోర్డులు ప్రదర్శించిన ట్రాక్టర్లను నడిపి కలెక్టరేట్ ప్రాంగణంలో ర్యాలీ నిర్వహించారు.

# ఆంక్షలు లేకుండా వాహన మిత్ర అమలు చేయాలి




**ఇరగవరం,మేజర్ న్యూస్ :**ఆంక్షలు లేకుండా ఆటో కార్మికులకు వాహన మిత్ర అమలు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు కామన మునిస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రేలంగిలో ఆటో కార్మికులు యూనియన్ సర్వసభ్య సమావేశం రేలంగి మెంటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ చదువుకున్నా ఉద్యోగాలు లేని నిరుద్యోగులు స్వయం ఉపాధి కోసం ఆటోలు నడుపుకొని జీవిస్తున్నారని అటువంటి కార్మికులపై శ్రీ శక్తి పథకం వలన రోడ్లు పడ్డారని అన్నారు. సంవత్సరం ఆరు మాసాల నుంచి అమలు కానీ వాహన మిత్ర పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 4 నుంచి అమలు చేయుటకు ముఖ్యమంత్రి ప్రకటించారని ఇది ఆటో కార్మికుల కళ్ళ నీళ్లుతుడిచే ప్రయత్నమే అన్నారు. ముఖ్యమంత్రి ప్రకటన చూసి ఇప్పటికే ఆటో కార్మికులు వాహన మిత్ర కోసం ఈ సేవ కేంద్రంలలో దరఖాస్తులు చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం విధించిన ఆంక్షలు వల్ల వాహన మిత్ర పథకాన్ని పొందలేకపోతున్నారని అన్నారు.300 యూనిట్లు కరెంటు ను వాడుకున్నా , వాహన చలానా బకాయిలు ఉన్నా ఈ పథకం వర్తించదని అప్లికేషన్ను రిజెక్ట్ చేస్తున్నారని దీనివలన కార్మికులు మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని మునుస్వామి అన్నారు. ఒకపక్క ప్రభుత్వము సంక్షేమ పథకంలో భాగంగా శ్రీ శక్తి పథకాన్ని అమలు చేయడం వల్ల ఆటోలు ఎక్కేవారు ప్యాసింజర్స్ లేక ఆదాయం లేక పస్తులతో కాలం గడుపుతున్నరని అన్నారు. ఇటువంటి సమయంలో బకాయిలు ఉన్న గవర్నమెంట్ కు చెల్లించవలసిన చలానాలు చెల్లించాలని మునిగే నక్కపై తాటి పండు పడినట్టుగా ఉన్నదని మునుస్వామి అన్నారు. రాష్ట్రంలో ఆరు లక్షల మంది ఆటో కార్మికులు ఆటోరంగంపై ఆధారపడి ఉన్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వము నుంచి ప్రతి ఆటో కార్మికునికి వడ్డీ లేని రెండు లక్షల రూపాయలు రుణం ప్రభుత్వం ఇవ్వాలని, ఆటోలు కొనుగోలు చేసుకొనుటకు బ్యాంకులు నుండి రుణాలను సబ్సిడీ తో కూడిన రుణాలను ప్రభుత్వం మంజూరు చేయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గాలింకి శ్రీనివాసు ఎలిగంటి కృష్ణ, గౌడ్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పుష్కర పనుల అంచనాలను సహేతుకంగా రూపొందించండి

**మొదటిపేజి తరువాయి**

సెక్రటరీ జి.శైలజ వల్లి,సిటీప్లానర్‌జి.కోటయ్య,సీపీఓ(రుడా) జీవీఎస్ ఎన్‌మూర్తి, ఎస్‌ఈ(ఇంఛార్జి) రీటా,ఈఈలు మదర్సా అలీ, మాధవి,రెవెన్యూఅధికారులు సీహెచ్ శ్రీనివాస రావు, రవికుమార్, మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్, సీఓసీ ఇంఛార్జి రవితేజ, అకౌం టెంట్ నాగమణి, సీఎంఎం రామలక్ష్మి, ఏసీపీలు,అధికారులు పాల్గొన్నారు.

# సాధారణ విద్యార్థులను అసాధారణంగా తీర్చిదిద్దడమే ధ్యేయం

**మొదటిపేజి తరువాయి**

ద్వారా ఇంటరాక్టివ్ బోర్డుపై బోధన, నూతన బోధనా విధానానికి నాందిగా నిలుస్తుందన్నారు.'శ్రీఅగస్త్య'విద్యాసంస్థల ఛైర్మన్& కరస్పాండెంట్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు (డిఎన్‌ఆర్) మాట్లాడుతూ ఈ బ్రాంచ్‌లో 2026–2027 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేముల రామకృష్ణ, పెద్దాపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొయిళ్ల కృష్ణమూర్తి, 'శ్రీఅగస్త్య'విద్యాసంస్థల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మేలు చేసేలా జీఎస్టీ 2.0

**మొదటిపేజి తరువాయి**

కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన జీఎస్టీ 2.0తో రైతులకు మేలు జరుగుతుందన్నారు. గతంలో ట్రాక్టర్ల కొనుగోలుపై 12శాతం టాక్స్ ఉండేదని, ఇప్పుడు అది 5శాతానికి తగ్గిందన్నారు. దీనితో ఒక్కొక్క ట్రాక్టర్ పై రూ.48వేల వరకూ ధర తగ్గుతుందని తెలియజేశారు. నాలుగేళ్లలో ట్రాక్టర్ స్పేర్ పార్టులు, సర్వీస్ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని తగ్గిన జీఎస్టీని లెక్క వేసుకుంటే రూ.70,570 వరకూ ఒక్కొక్క ట్రాక్టర్ కొనుగోలుపై ఆదా అవుతుందన్నారు. ట్రాక్టర్ విడి భాగాల మీద గతంలో 18శాతం టాక్స్ ఉండేదని ఇప్పుడు అది 5శాతానికి తగ్గిందన్నారు. అంటే నూటికి 13 రూపాయలు టాక్స్ రూపంలో తగ్గుతుందన్నారు. డ్రిప్ ఇరిగేషన్ పరికరాల మీద గతంలో 12శాతం ట్యాక్స్ ఉంటే ప్రస్తుతం అది 5శాతానికి తగ్గిందన్నారు. దీనితో ఏడాదికి ఎకరానికి రూ.5వేల వరకూ డ్రిప్ ఇరిగేషన్ రైతులకు లబ్ధి చేకూరే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. పవర్ టిల్లర్లు మీద 12శాతం ఉన్న టాక్స్ 5శాతానికి, డ్రోన్ల మీద 18శాతం ఉన్న ట్యాక్స్ 5శాతానికి తగ్గిందన్నారు. దీనితో ఒక్కో డ్రోన్ ధరపై రూ.61,250 వరకూ ట్యాక్స్ తగ్గిందన్నారు. వరికోత యంత్రాలపై రూ.1.24లక్షల నుంచి రూ.5.90 లక్షల వరకూ లబ్ధి కలగనుందని తెలిపారు.ఒక్కో పవర్ టిల్లర్ పై రూ. 7800 నుంచి రూ.16వేల వరకూ ధర తగ్గిందని, బ్యాటరీ స్పేర్ల మీద రూ.250 నుంచి రూ.600 వరకూ ధర తగ్గుతుందన్నారు. ఆక్వా కల్చర్ పరికరాలు, బయో ఎరువులు, వ్యవసాయ పరికరాలపై గతంలో 12శాతం ఉన్న ట్యాక్స్ ఇప్పుడు 5శాతానికి తగ్గిందని వివరించారు. గతంలో వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన పరికరాలపై 18శాతం,12శాతం ఉన్న ట్యాక్స్ ఇప్పుడు 5శాతానికి దిగివచ్చిందన్నారు. దీనితో రైతులకు పెట్టుబడులు తగ్గుతాయని తెలియజేశారు అవగాహన పెంచుకోవాలన్నారు.

# రైతులకు లాభం - కుటుంబాలకు ఆదా

**మొదటిపేజి తరువాయి**

డ్రోన్ అందించారు. స్వయంగా ట్రాక్టర్ నడిపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ వ్యవసాయశాఖ కార్యాలయంనుండి జ్యోతుల కాలనీ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో రైతులు, ప్రజలకు నేరుగాలాభం చేకూరింది. 18% మరియు 12% స్లాబులను తగ్గించి5%కే పరిమితం చేయడంతో వ్యవసాయ పరికరాలు, వస్తువుల ధరలు తగ్గాయి. కొన్ని వస్తువులు అనగా పాలు వంటి వాటికి జీరో శాతం జీఎస్టీకిచేరడంశుభపరి ణామం. కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి నిజమైన అండగా నిలుస్తున్నాయి" అని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ అడపా భరత్, జీను మణిబాబు, అత్తులూరి నాగబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పైడిపాల సూరిబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, పీలా మహేష్, గరిమెళ్ల శ్రీనివాస్, వ్యవసాయధికారి నరసింహం, ఉద్యాన అధికారి శ్రీవల్లి, ఎండిఓ, ఎమ్మార్వో, ఏఈ ఓ లు, గ్రామ వ్యవసాయ ఉద్యన సహాయకులు, పంచాయతీ సెక్రెటరీ శివ, రెండు మండలాల రైతులు, ఎరువుల డీలర్లు, ట్రాక్టర్ మరియు స్ప్రేయర్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ కొత్తమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి చొరవ తీసుకోవాలి



కాకినాడ, మేజర్ న్యూస్ : గోలీలపేట ప్రాంతాన్ని కాచి కాపాడే తల్లిగా కొలువై ఉన్న శ్రీ కొత్తమ్మ తల్లి అమ్మవారికి ఆలయం నిర్మించే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు, యాళ్ళ వారి కుటుంబ సభ్యులు చొరవ తీసుకోవాలని గొలీలపేట ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేశారు.

కాకినాడ గోలీలపేటలోని యాళ్ళ వారి గరువు ప్రాంతంలో కొలువైఉన్న గ్రామ దేవత శ్రీ కొత్తమ్మ వారి జాతర మహోత్సవాల్లో భాగంగా విజయదశమి పర్వదినం పురస్కరించుకుని అమ్మవారి పుట్టింటి వారు అయిన యాళ్ళ వారి కుటుంబం తరపున అమ్మవారి సారె సమర్పించారు. భారీ ఊరేగింపుగా డప్పులతో అంబరాన్ని అంటే విధంగా గ్రామ పెద్దల సమక్షంలో యాళ్ళ వారి కుటుంబ సభ్యులు అమ్మవారికి ప్రతి సంవత్సరం ఏ విధంగా చేస్తారో అదేవిధంగా సారెను సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పువ్వల భాస్కరరావు, మోటుకూరి వరలక్ష్మిలు మాట్లాడుతూ యాళ్ళ వారి ఇంటి ఇలవేల్పు అయిన శ్రీ కొత్తమ్మ తల్లి అమ్మవారు తరతరాలుగా యాళ్ళ వారి కుటుంబాన్నే కాకుండా గొలీలపేట ప్రాంతాన్నంతటికీ కంటికి రెప్పలా కాపాడుతున్నారని

ఈ కొత్తమ్మతల్లి అమ్మవారిని భక్తి శ్రద్దలతో మనఃస్ఫూర్తిగా కోరుకున్న ప్రతి కోరికను నెరవేస్తుందని, ఎంతో మహిమ కలిగిన అమ్మవారికి యాళ్ళ వారి కుటుంబ సభ్యులు పూనుకుని ప్రజాప్రతినిధులు మరియు గ్రామ పెద్దల సహకారంతో అమ్మవారికి ఆలయం నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శీలి సత్తిబాబు, మిరియాల కుమార్, మిరియాల వీరబాబు, కమిటీ సభ్యులు నగరపు అప్పన్న, కోపూరి భవాని, ఏడిది సింహాద్రి, మోసా తరుణ్, శీలి లాజర్, పలివెల దత్తాత్రేయ, నందిగ వీరబాబు, నందిగ రాంబాబు, మోటుకూరి బన్నియ్య, మోటుకూరి అహ్మద్, నందిక తరుణ్, కాకాడ జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# కమిటీ సభ్యునిగా సానా సతీష్ ఎంపిక అభినందనీయం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పునర్వ్యవస్థీకరణలో వాణిజ్య పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యునిగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఎంపిక కావడం హర్షనీయమని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. స్వేచ్ఛా వాణిజ్య విధానాలలో వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సహజమని అయితే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మన దేశం పట్ల అనుసరిస్తున్న పిడివాదం, మొండి వైఖరితో అస్తవ్యస్త విధానాలను తీసుకుంటున్నారన్నారు. దేశ ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీసే విధానాలను తీసుకుంటున్నారని అన్నారు.

మన దేశం నుండి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువులపై ఎలాంటి హేతు పద్ధతి లేకుండా సుంకాలను విధిస్తున్నారన్నారు. మనం దిగుమతి చేసుకునే వస్తువులను మనదేశంలోనే ఉత్పత్తి చేసుకోవడంతోపాటు మనం ఎగుమతి చేసే వస్తువులను అమెరికా తప్ప ఇతర దేశాలకు మళ్లించాల్సి ఉందన్నారు. ఇటువంటి పరిస్థితులలో 'వాణిజ్యం' కీలకంగా మారిందన్నారు. మన భారతదేశ పార్లమెంటు చాలా పెద్దదే కాకుండా సంక్లిష్టమైనందున వాణిజ్య విధానాలను రూపొందించేది పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలేనని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కూడా స్వదేశీ వస్తువులను వినియోగించాలని దేశ ప్రజలకు పిలుపునివ్వడం గమనార్హం అన్నారు. వ్యవసాయం, ఆహార ప్రాసెసింగ్, పరిశ్రమల రంగాలలో వాణిజ్య కమిటీ విధివిధానాలను రూపొందిస్తుందన్నారు. ఇటువంటి ప్రాధాన్యత గల కమిటీలో సానా సతీష్ బాబు సభ్యునిగా నియమితులు కావడం దేశంతో పాటు మన రాష్ట్రం కూడా వాణిజ్యపరంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని అడబాల తెలిపారు.



# జి.ఎస్.టి. సూపర్ సేవింగ్స్ గోడపత్రిక ఆవిష్కరణ



కాకినాడ, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న జి.ఎస్.టి – సూపర్ సేవింగ్ క్యాంపెయిన్‌లో భాగంగా, జి.ఎస్.టి. ఆంధ్రప్రదేశ్ "డబుల్ బెనిఫిట్స్" ప్రచార గోడపత్రికను శుక్రవారం ఉదయం తన కార్యాలయ ఛాంబర్‌లో కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ భావన ఆవిష్కరించారు. జిల్లా వినియోగ సమాచారం కేంద్రం మరియు కాప్కో ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ భావన మాట్లాడుతూ, తగ్గిన జి.ఎస్.టి రేట్లు పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా ఉపశమనం కలిగించడమే కాకుండా మహిళా సాధికారతకు కూడా దోహదపడతాయి అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచారం కేంద్రం ఇన్‌చార్జి బి.శివమూర్తి, జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ మెంబర్ హెచ్.ఎస్.రామకృష్ణ, కొమ్మూరి శ్రీనివాసరావు, పవన్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారి ఆలయంలో లడ్డూ దక్కించుకున్న చలికి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామివారి ఆలయంలో గత 11 రోజులుగా నవరాత్రుల పురస్కరించుకుని విశేష పూజలు అందుకున్న శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన లడ్డుని ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా ప్రముఖ వ్యాపారవేత్త చలికి వీరేంద్ర ఈ సంవత్సరం 1,22,999 రూపాయలకు దక్కించుకుని అమ్మవారి ప్రసాదం కింద స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారు తన కుటుంబాన్ని బంధుమిత్రులను ఆయురారోగ్యాలతో ఆశీర్వదిస్తూ వస్తుందని ఆ నమ్మకంతో ఈ సంవత్సరం కూడా తాను అమ్మవారి ఆలయంలో జరుగుతున్న వేలంపాటలో పాల్గొన్నానని, తాను అనుకున్న ప్రకారం లడ్డు తనకు దక్కడం చాలా ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. వేలంపాటలో తనతో పాటు వీరేంద్ర కుమార్తె శ్రీ సాయి అశ్విత కూడా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఉండవల్లి వీర్రాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ గంది బాబ్జి, ప్రముఖ బిల్డర్, కమిటీ మెంబర్ నక్కంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పుస్తక పఠనం ద్వారానే విజ్ఞానవంతులు అవుతారు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పాఠశాల విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవడం ద్వారానే విజ్ఞానవంతులు కాగలరని కాకినాడ, జగన్నాధపురం శాఖాగ్రంథాలయ లైబ్రేరియన్ అంబటి వేంకట నారాయణ అన్నారు. కాకినాడ కులాయి చెరువు పార్క్‌లో గల గాంధీనగర్ శాఖ గ్రంథాలయంలో శుక్రవారం నాడు విజయదశమి సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో గెలుపొందిన వారికి ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు గ్రంథాలయంలో గల దినపత్రికలు, ఇతర సాహిత్య పుస్తకాలను చదవటం ద్వారా విజ్ఞానవంతులు కాగలరని లైబ్రేరియన్ చెప్పారు.

ఈ సందర్భంగా లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్లు, ఇంటర్నెట్ ద్వారా విన్న, చూసిన దానికన్నా పుస్తకములు చదువుట ద్వారా మంచి విజ్ఞానవంతులు కాగలరని తెలిపారు. కాకినాడ గాంధీనగర్ శాఖ గ్రంథాలయంలో ప్రతి ఆదివారం నిర్వహించే చదవటం మాకిష్టం– సండే స్టోరీ టైం కార్యక్రమానికి విద్యార్థులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమములో డ్రాయింగ్ ఉపాధ్యాయులు తాళ్లపూడి జయరాం, విద్యార్థినీ విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# కాకినాడ ఐడిఏ ఆధ్వర్యాన ప్రపంచ చిరునవ్వు దినోత్సవం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక రమణయ్యపేటలో కాకినాడ ఐడిఏ ఆధ్వర్యాన ప్రపంచ చిరునవ్వు దినోత్సవం సందర్భంగా పిల్లలకు బ్రష్‌లు, పేస్ట్‌లు అందజేశారు. కాకినాడ ఐడిఏ కార్యదర్శి డా.అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచ చిరునవ్వు దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ మొదటి శుక్రవారం జరుపుకుంటారని, (2025లో ఇది అక్టోబర్ 3), ఈ దినోత్సవాన్ని ప్రఖ్యాత 'స్మైలీ ఫేస్' గుర్తును సృష్టించిన అమెరికన్ ఆర్టిస్ట్ హార్వే బాల్ 1999లో ప్రారంభించారని, నవ్వు యొక్క శక్తిని, ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేయడం, ప్రజలు చిరునవ్వుతో ఉంటూ, ఇతరులు నవ్వడానికి కారణం కావాలని ప్రోత్సహించడం, "ఒకరిని నవ్వించేందుకు ఒక మంచి పని చేయండి" అనే నినాదంతో ఈరోజును జరుపుకుంటారని తెలిపారు. నవ్వు అనేది భాష, సంస్కృతి, ప్రాంతంతో సంబంధం లేకుండా అందరికీ అర్థమయ్యే భాష అని, నవ్వడం వల్ల ఒత్తిడి తగ్గుతుందని, రక్తపోటు నియంత్రణలో ఉంటుందని, గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది మరియు రోగనిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. నవ్వినప్పుడు ఎండార్ఫిన్లు, సెరోటోనిన్ వంటి హ్యాపీ హార్మోన్లు విడుదలవుతాయని, ఇవి నొప్పిని తగ్గించి, మానసిక స్థితిని ఉల్లాసంగా ఉంచుతాయని అన్నారు. ఇతరులతో చిరునవ్వుతో మాట్లాడటం వల్ల సామాజిక బంధాలు బలపడతాయి మరియు సానుకూల వాతావరణం ఏర్పడుతుందని, ప్రపంచ చిరునవ్వు దినోత్సవం అనేది జీవితంలో సంతోషంగా, ఆరోగ్యంగా ఉండడానికి నవ్వు ఎంత ముఖ్యమో గుర్తుచేస్తుందని. కాబట్టి, ప్రతి రోజు హాయిగా నవ్వుతూ, నలుగురిని నవ్విస్తూ సంతోషంగా జీవిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఏ సభ్యులు, పిల్లలు పాల్గొన్నారు.

## కాకినాడ నగర పాలక సంస్థకు
## 1.48 కోట్ల వ్యయంతో రోడ్ మరమ్మతు మొబైల్ యంత్రం

**– జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్, రాజ్యసభ, పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో రోడ్డు మరమ్మతులు చేసేందుకు వీలుగా రూ. 1.48 కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన ఇన్‌ఫ్రారెడ్ రీసైక్లింగ్ గుంతలు, రోడ్ మరమ్మతు మొబైల్ యంత్రాన్ని శుక్రవారం డీఎంహెచ్ఓ కార్యాలయం రోడ్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, శాసనమండలి సభ్యులు కర్రీ పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ పట్టణం ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా యంత్రం పనితీరును పరిశీలించారు. రోడ్ ప్యాచ్ పనుల కోసం ఇన్‌ఫ్రారెడ్ రీసైక్లింగ్ గుంతలు, రోడ్ మరమ్మతు మొబైల్ యంత్రం ద్వారా ప్రమాదకరమైన గుంతలను కేవలం 30 నిమిషాల వ్యవధిలో మరమ్మత్తు చేయబడుతుంది.కార్యక్రమంలో జేసీ రాహుల్ మీనా, కాకినాడ నగరపరక సంస్థ అదనపు కమిషనర్ కేపీ సుధాకర్, ఎస్ఈ వెంకటరావు, ఎంహెచ్ఓ డా పృథ్వీ చరణ్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసా దశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్,సిబ్బందివెంకటరమణ, క్రాంతి వీర్, గౌరి, వరహాలు, లోవ, శివ పాల్గొన్నారు.

# ఇంటర్న్‌షిప్‌తో విద్యార్థులకు మెరుగైన అవకాశాలు





– కంప్యూటర్ పరిజ్ఞానం రంగంపై అవగాహన
– వొకేషనల్ కో–ఆర్డినేటర్ రమేష్

రావులపాలెం, మేజర్ న్యూస్ : విద్యార్థుల భవిష్యత్తు ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ఇంటర్న్‌షిప్ కీలక పాత్ర పోషిస్తుందని వొకేషనల్ కో–ఆర్డినేటర్ రమేష్ అన్నారు. దీనిలో భాగంగా రావులపాలెం జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఈ నెల 22 నుంచి అక్టోబర్ 1 వరకు 10 రోజులపాటు ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా స్కూల్ హెచ్ఎం జానకి దేవి పర్యవేక్షణలో కోఆర్డినేటర్ రమేష్, ట్రైనర్ పి.వీర సంతోషి విద్యార్థులకు కంప్యూటర్ సాంకేతికత మరియు ఆధునిక పద్ధతులు, యంత్రాలు, కొత్త టూల్స్‌పై అవగాహన కల్పించారు. గ్రామంలోని మీసేవ కేంద్రం మరియు గ్రామ సచివాలయంలో జరిగిన ఈ శిక్షణలో విద్యార్థులు ప్రత్యక్షంగా కంప్యూటర్ వినియోగం పద్ధతులను తెలుసుకున్నారు. విద్యార్థి దశ నుంచే కంప్యూటర్ సాంకేతికత అవగాహన కలిగితే భవిష్యత్తులో చదువు, ఉపాధి అవకాశాల పెరుగుదల ఎంతో మేలు జరుగుతుందని రమేష్ పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతతో ఐటీ రంగంలో వస్తున్న మార్పులు కొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా పుణ్యతిథి మహోత్సవం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ శ్రీ శిరిడి సాయిబాబా మందిరం వద్ద బాబా పుణ్య తిథి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాయిబాబా సేవకులు శర్మ మాట్లాడుతూ ప్రేమ, దయ, పరులకు సహాయం, దాతృత్వం, సంతృప్తి, అంతర్గత శాంతి, దేవుని పట్ల, గురువు పట్ల భక్తి భావం బాబా బోధన సారాంశమన్నారు. 1918లో విజయదశమి రోజున ఆయన ఆత్మ శరీరాన్ని విడిచిందన్నారు. ఈ నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఉదయం పంచామృతాభిషేకాలు, సాయంత్రం ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 6న సత్యవ్రతాలు, 10న కుంకుమ పూజలు, వచ్చే నెల 6న మహా అన్నదానం జరుపనున్నట్లు శర్మ తెలిపారు. మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్, పంచాయతీ మాజీ సభ్యులు కాజులూరు శ్రీనివాస్, పి.ఉదయభాస్కర్ తదితరులు బాబాను దర్శించారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి



కాకినాడ, మేజర్ న్యూస్ : గాంధీ జయంతి సందర్భంగా కాకినాడ రూరల్ కాంగ్రెస్ కార్యాలయంలో, కాకినాడ రూరల్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ పిల్లి సత్యలక్ష్మి చిన్ని స్థానిక ప్రజలతో కలిసి గాంధీజీని స్మరించుకుంటూ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ జీవితం, ఆలోచనలు మరియు స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన సిద్ధాంతాలు ఈ తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయనే సందేశాన్ని అందించారు.

## కన్నుల పండుగగా వెంకన్న కళ్యాణోత్సవం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** శరన్నవరాత్రుల సందర్భ ంగా స్థానిక రామారావుపేటలో నందగిరి నందా ప్రవీణ్ దంపతుల ఆధ్వర్యంలో శ్రీ భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగ జరిగింది. మధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్ ఆధ్వర్యంలో సుమారు రెండు గంటల పాటు స్వామివారి కల్యాణ వేడుకలు మరియు దాస సాహిత్య కీర్తనల ఆలాపన విశేషంగా జరిగింది. విజయదశమి పర్వదిన సందర్భంగా జమ్మి చెట్టు పత్రాలతో ప్రత్యేక దండను మనోజ్ఞ మనోహర్ దంపతులు తయారుచేసి సమర్పించగా వాటిని శ్రీ భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామికి అలంకరింప చేశారు. మధ్వజయంతి సందర్భంగా మధ్వాచార్యుల విశేషాలను మరియు నవరాత్రుల సందర్భంగా శ్రీ వేంకటేశ్వర వైభవ గ్రంథ పారాయణను స్వామివారికి ఆధ్యాత్మిక ప్రవచనకర్త డాక్టర్ యాతగిరి పరశురామ్ ప్రవచన రూపంలో వివరించారు. శ్రీ సత్య దేవా మందిర ప్రాంగణంలో కొలువైన శ్రీ భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి పంచలోహ విగ్రహాలకు ఈ విశేష పూజా కార్యక్రమాలు కల్యాణోత్సవ పండుగను జరిపారు.

కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థాన విశ్రాంతి కార్యనిర్వహణాధికారి స్వర్గీయ పీవీఆర్కే ప్రసాద్ సతీమణి గోపిక ప్రసాద్, మురళి, ఉదయగిరి శేషగిరిరావు, జాగీర్ధర్ ప్రేమ్ కుమార్, పన్యాల బుజ్జి పాల్గొన్నారు.

# ‘ఆది కర్మయోగి’ సర్వే నివేదికలు సమర్పించాలి





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీలో ఎంపిక చేసిన గ్రామాల్లో ఆది కర్మయోగి ప్రోగ్రాం ద్వారా సర్వే చేసి నివేదికలు సమర్పించేందుకు అధికారులు, సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం వై రామవరం మండలం చవిటిదిబ్బలు గ్రామంలో ఆది కర్మయోగి గ్రామ సభకు ప్రాజెక్ట్ అధికారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీలో బాగా వెనుకబడిన గ్రామాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు కొరకు కేంద్ర ప్రభుత్వం ఆది కర్మయోగి ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆది కర్మయోగి ప్రోగ్రాంలో విద్య, వైద్యం, రహదారులు, ఉపాది అవకాశాలు ఏర్పాటుకు సర్వే చేసి నివేదికలు సమర్పించే విధంగా అధికారులు, సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొదట విడతగా 204 గ్రామాలను ఆది కర్మయోగి ప్రోగ్రాంలో ఎంపిక చేయడం జరిగిందని, అదేవిధంగా మరో 193 గ్రామాలను రెండో విడతగా ఇప్పటి నుండి గ్రామసభలు ప్రారంభమవుతాయన్నారు. ఆది కర్మయోగి సర్వేకు వచ్చిన సిబ్బందికి మీ గ్రామాలలో సమస్యలు తెలియజేయాలని ప్రజలను కోరారు. అదేవిధంగా ఆ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంతమంది వైద్యులు సిబ్బంది ఉన్నది ఆయన ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి, వ్యాధులకు ఉచిత మందులు అందజేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది, ఎంతమంది బాలింతలు ఉన్నది అదేవిధంగా ప్రతిరోజు ఎంతమంది అవుట్ పేషెంట్స్ వచ్చుచున్నది ఆయన ఆరా తీశారు. వివిధ వ్యాధులకు సంబంధించిన మందులు అందుబాటులో పెట్టాలని ఆయన ఆదేశించారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించి ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది, ఎంతమంది విద్యార్థులు ఉన్నది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. విద్యార్థులకు విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ప్రతిరోజు మెనూ పక్కాగా అమలు చేయాలని, అదేవిధంగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఒకటికి రెండుసార్లు విద్యను బోధించాలని ఆయన అన్నారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రమును ప్రాజెక్ట్ అధికారి పరిశీలించి బాల బాలికలకు విద్యపై దృష్టి పెట్టే విధంగా ఆటపాటలతో బాల బాలికలకు విద్యపై అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. అంగన్వాడీ కేంద్రం పరిధిలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ప్రభుత్వం ఏర్పాటు చేసే పౌష్టికాహారం సక్రమంగా అందజేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో బాలబాలికలతో ముచ్చటించారు. విద్యార్థులకు తాజాగా ఆహార పదార్థాలు అందజేయాలని ఆయన అన్నారు. అనంతరం వై.రామవరం మండలంలోని తోటకూరపాలెంలో ప్రభుత్వం మంజూరు చేసిన గృహాల శంకుస్థాపనలో ప్రాజెక్టు అధికారి పాల్గొని, లబ్ధిదారులకు గృహ నిర్మాణ పనులు వేగవంతంగా చేయాలన్నారు. అడ్డతీగల మండలం పెనికెలపాడు గ్రామంలో మల్టీపర్పస్ భవనాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ప్రాజెక్ట్ అధికారి వెంట ఎంపీపీ కె.ఆనంద్, జడ్పిటిసి కె.వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ జోగి రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ఎడ్యుక్యూటివ్ ఇంజనీర్ ఐ.శ్రీనివాసరావు, సిడిపిఓ క్రాంతి, ఎంపీడీవో ఎం.బాపన్న దొర, తహసిల్దార్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ చేసిన సిబ్బందికి సత్కారం

**పెరవలి,మేజర్‌న్యూస్ :** కానూరు సొసైటీ నందు 3 మెన్ కమిటీ సభ్యులు అధ్యక్షులు వాకలపూడి వీర్రాజు మరియు సంఘ సిబ్బంది కలసి పదవీ విరమణ చేసిన సంఘ కార్యదర్శి గంధం సత్యనారాయణ, కంటిపూడి చిన్నరావుకి అక్టోబర్ 3 వ తేదీ శుక్రవారం సంఘ కార్యాలయం నందు సంఘ అధ్యక్షులు చేత మరియు డైరెక్టర్ల చేతుల మీదగా సత్కారం చేసి గౌరవించడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు వాకలపూడి వీర్రాజు మాట్లాడుతూ వారి సేవలు ఎప్పుడు ఎనలేనివని వారి సేవలు ఇలాగే ఎల్లవేళలా సొసైటీకి అందించాలని కోరారు. సంఘ సిబ్బంది కూడా తమ తోటి ఉద్యోగులకు చిరు సత్కారం చేశారు.



## పారిశుధ్య నిర్వహణకు డంపింగ్ యార్డ్ స్థలమైన కావాలి.. మంత్ర దండమైన కావాలి..

**– పంచాయతీ కార్యదర్శుల ఆవేదన**



**పెరవలి, మేజర్ న్యూస్ :** డంపింగ్ యార్డులకు గ్రామ పంచాయతీల్లో జానెడు స్థలమే కరువైందని ఇటువంటి పరిస్థితుల్లో తమ గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహణకు డంపింగ్ యార్డ్‌కు స్థలమైన కేటాయించండి లేదా ఒక మంత్ర దండమైన మాకు ఇవ్వండి అని పంచాయతీ కార్యదర్శులు మొరపెట్టుకుంటున్నారు. భూములు ధర ఆకాశాన్ని అంటడం, అక్రమ లేఅవుట్లులో అక్రమ నిర్మాణాలు జరపటం, తమ ఇల్ల వద్ద ఉన్న ఖాళీ స్థలాలకు తమ స్థలం కాకపోయినప్పటికీ ప్రహరీ గోడలు నిర్మించుకోవడం, చిన్న చిన్న కుంటలను కాలువలను కనపడకుండా చేయటం, ఆక్రమించుకోవడం, అసలు ప్లేస్ లేని పరిధిలో పంచాయతీ కార్యదర్శులు ఏమిచేయగలరు. స్థలం లేదు కదా అని రోడ్ల పక్కన వేస్తే ఉన్నతాధికారుల నుండి దూషణలు, మెమోలు అందుకోవాల్సి రావటం కూడా పంచాయతీ కార్యదర్శులకు శాపంగా తయారయింది. అందుకే సగటు పంచాయతీ కార్యదర్శి ప్రతి ఒక్కరి ఆలోచన పారిశుధ్య నిర్వహణకు డంపింగ్ యార్డ్ కు తగినంత స్థలమైన ఇవ్వండి లేదా మంత్ర దండమైన ఇవ్వండి అనే ఆలోచన, ఏమి చేయలేమా అనే నిర్వేదంలోకి జారుకున్నారు. గ్రామాలకు సంబంధించి అతి ముఖ్యమైన సమస్య పారిశుద్ధ్య కార్యక్రమమే అని దానికి ప్రధానంగా కావాల్సిందే డంపింగ్ యార్డ్ స్థలమేనని డంపింగ్ యార్డ్ కు స్థలాన్ని చూడవలసిన బాధ్యత స్థానిక నాయకులు చొరవ తీసుకుని ప్రభుత్వం చేత మంజూరు చేయిస్తే చేయించాలని కానీ ప్రస్తుతం ఆ పని జరగకపోవడంతో ఈ భారం అంతా పంచాయతీ కార్యదర్శుల పైన పడుతుందని కార్యదర్శులు వాపోతున్నారు. పెరవల్ మండలం లో కూడా కొన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులలో తగాదాల వల్ల పంచాయతీ కార్యదర్శులు కొన్ని చోట్ల రాజీనామాలు చేయడం కొన్నిచోట్ల దీర్ఘకాలిక సెలవులపై వెళ్లడం కూడా జరిగిందని పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు. ప్రభుత్వాలు సాధించలేని పనిని గ్రామాల్లో యువకులు టీం వర్క్ తో సాధించవచ్చుని ఆ దిశగా గ్రామాలలో యువకులు ఆలోచించి సంఘటితంగా ముందుకు వెళితే సాధించలేనిది ఉండదు అనటంలో సందేహం లేదు. ఈ సమస్య పరిష్కారం కావాలంటే ఈ ఊరిలో పుట్టి ఈ ఊరిలో ఉండవలసిన వారు చేయవలసిన అతి ముఖ్యమైన పని తమ గ్రామాలకు డంపింగ్ యార్డ్ కు స్థలాలు శోధించడం, సాధించడమే.

## యర్రవరంలో సూపర్ జియస్టీ, సూపర్ సేవింగ్స్..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** యన్ డి ఏ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసా దిశగా జీఎస్టీ సంస్కరణలు చేపట్టిందని యర్రవరం కూటమి నాయకులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు శుక్రవారం బస్సా ప్రసాద్,మైరాల కనకరావు ఆధ్వర్యంలో యర్రవరం గ్రామంలో సూపర్ జి యస్ టి, సూపర్ సేవింగ్స్ ర్యాలీ చేపట్టారు. పలు వ్యాపార సంస్థల వద్ద సూపర్ జి యస్ టి, సూపర్ సేవింగ్స్ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జి యస్ టీ సంస్కణల వల్ల చిన్న సన్నకారు రైతులకు నేరుగా లబ్ధి చేకూరనుందని అన్నారు. ఆధునిక యంత్రాల ధరలు తగ్గుతాయని, దీనివల్ల సుస్థిర వ్యవసాయం మెరుగుపడుతుందని తెలిపారు రైతులకు,విద్యారంగానికి,చిరు వ్యాపారులకు, యువ సాంకేతిక నిపుణులకు, పేద మధ్యతరగతి వర్గాలకు, పేద మధ్యతరగతి గృహిణులు కు మేలు జరగనుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఇటువంటి సంస్కరణలుచేపట్టడం వల్లన రాష్ట్రలో పలు రంగాల వారికి లాభం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తోట వెంకటేశ్వర రావు, నక్కా కృష్ణ, జనసేన నాయకులు గంగిరెడ్ల మణికంత, ఆకులనాని, సచివాలయం సిబ్బంది బండారు నానాజీ, తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి సందర్భంగా రవళి స్పిన్నర్స్‌లో ఆయుధపూజ

**– సంస్థ ఎండి వంక రవీంద్రనాథ్,**
**జెఎండి వంక రాజకుమారి దంపతులచే పూజలు**





**పెరవలి,మేజర్‌న్యూస్ :** ఖండవల్లి గ్రామంలోని రవళి స్పిన్నర్స్ ఆవరణలో అక్టోబర్ రెండో తేదీ గురువారం సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ శ్రీమతి రాజకుమారి దంపతులచే విజయదశమి సందర్భంగా అమ్మవారికి పూజలు నిర్వహించి ఆయుధ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ చెడుపై మంచి విజయం సాధించిన సందర్భంగా అనాదిగా జరుపుకునే ఈ ఆయుధపూజ ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపుతుందని అన్నారు. అనంతరం రవళి స్పిన్నర్స్ ప్రాంగణంలో కార్మికులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ దుర్గా మాత ఆశీస్సులు ప్రజలపై ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని శాసన మండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ అన్నారు.

## కన్నుల పండుగగా వరనాథస్వామి వారి పూల కావిడి



**పెరవలి, మేజర్ న్యూస్ :** ముక్కామల గ్రామ శివారు ముత్యాల వారి పాలెం గ్రామంలో నెలకొనియున్న శ్రీ భూ సమేత శ్రీ వరనాథ వెంకటేశ్వర స్వామి వారికి అక్టోబర్ 2వ తేదీ గురువారం విజయ దశమి సందర్భంగా భక్తులు పూలకావిడలు సమర్పించారు. పరిసర గ్రామాల నుండి భారీ సంఖ్యలో వచ్చిన భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని పువ్వులతో చేసిన వివిధ రకాల అలంకరణలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కేరళ వాయిద్యాలతో ఈ కార్యక్రమం దిగ్విజయంగా కన్నుల పండుగ జరిగింది. ముక్కామల తూము వద్ద నుండి ముత్యాల వారి పాలెం గ్రామంలోని శ్రీ భూ సమేత శ్రీ వరనాథ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వరకు జరిగిన ఈ కార్యక్రమం ఆద్యంతం కన్నుల పండుగగా జరిగింది.

# ఘనంగా టంకశాలకు మధ్వ జయంతి పురస్కార ప్రధానం



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** విజయదశమి నాడు. మధ్వాచార్యుల జయంతి ఘనంగా ఆంధ్రమధ్వ సమాఖ్య ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో మల్లిక సత్రంలో గురువారం సాయంత్రం జరిగింది. ఈ సమావేశానికి సమాఖ్య అధ్యక్షులు శ్రీ సాల్వ పంతులు రాఘవేంద్రరావు అధ్యక్షత వహించారు. తొలుత ప్రధాన కార్యదర్శి కాకులవరపు భరణి కుమార్ ప్రధాన కార్యదర్శి స్వాగతం పలికారు ముఖ్య అతిధిగా మధ్వ గ్రంథాల రచన మరియు ప్రచురణకర్త అయిన టంకశాల గోపాల మధుసూదన్ రావుకు మధ్వ జయంతి పురస్కారంతో ఘనంగా సత్కరించడం జరిగింది. సమాఖ్య గౌరవ అధ్యక్షులు అంగర లక్ష్మీనరసింహారావు చేతులమీదుగా ఈ కార్యక్రమం జరిగింది. సుధా పండితులు శ్రీ విద్య నిధి ఆచార్యులు మధ్వాచార్యుల యొక్క జీవిత విశేషాలను వారి ప్రవచనం ద్వారా వివరించారు కోశాధికారి రాచూరి ళ్యాణ చక్రవర్తి వార్షిక నివేదికను సమర్పించారు. కార్యదర్శి కందాల నరసింహారావు కార్యదర్శి వార్షిక నివేదికను సమర్పించారు. ఈ సత్కార కార్యక్రమంలో. కాకినాడ మధ్వసభ ఇన్చార్జి సెక్రటరీశ్రీ రాచూరి శేషగిరిరావు , టంకశాల గోపాల మధుసూదన్ రావు మధ్వసభ తరపున మరియు వేముగంటి గోపాల్ దంపతులు టంకసాల వేణుగోపాల మధుసూదన్ రావు సత్కరించుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలోసమాఖ్య గౌరవ సలహాదారులు యాతగిరి వెంకట సుబ్బారావు,జీవిత సభ్యులు కోపిల్లి నరసింహారావు, చేరాల నరసింహమూర్తి ( విశాఖపట్నం) ప్రసంగించి సమాఖ్యకు వారు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులుచిల్లరికి వెంకట్ అన్నాజీరావు,కృష్ణ ద్వైపాయన రావు,చట్టి హనుమంతరావు కందాలం జయ రామారావు, బారు వెంకటరమణ రావు, బారు రామచంద్ర రావు, అంగర రమణమూర్తి గృహస్థులు పాల్గొన్నారు. ముందుగా శ్రీకంతాళం, వేముగంటి మాధవి, రమణి స్త్రీలందరూ దాసర కీర్తనలు ఆలపించారు. వందన సమర్పణ కార్యక్రమాన్ని సమాఖ్య సహాయ కార్యదర్శి చట్టె హనుమంతరావు చేశారు.

# ఎస్ఐ రఘునాధ రావు ప్రత్యేక పూజలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** దేవి శరన్నవరాత్రులు పురస్కరించుకుని విజయదశమి రోజున జగ్గంపేట, పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ టి రఘునాధరావు చేతుల మీదుగా శ్రీ కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్ ఐ టి రఘునాధరావుతో అమ్మవారికి అర్చకులు కుంకుమ పూజలు చేయించారు. భక్తిశ్రద్ధలతో స్టేషన్ సిబ్బంది ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు.

జగ్గంపేట మండల ప్రజలంతా సుఖ సంతోషాలతో, పాడి పంటలతో వర్ధిల్లాలని, ఎల్లప్పుడూ ఎటువంటి నేరాలకు పాల్పడకుండా ఉండాలని ఆ అమ్మవారిని ఎస్సై రఘునాధరావు కోరుకున్నారు.

# గిరి బలిజ జీవోపై స్టేటస్కో విధించడం హర్షనీయం

**– స్టేటస్కోలో ఉంచిన "గిరి బలిజ" పదాన్ని పూర్తిగా తొలగించాలి**

**– ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్**



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో తాను లేవనెత్తిన జీవో నెంబర్ 5, ఆగస్ట్ 14, 2025 దొమ్మరి కుల పేరును, దొమ్మరి (గిరి బలిజ)గా మార్పు చేసిన అంశంపై అభ్యంతరం వ్యక్తం చేసిన సందర్భంలో, వారం రోజులలో ఆ జీవోను నిలుపదలచేస్తూ ( స్టేటస్ కో) జీవో నెంబర్.7 డేటెడ్ 1/10/2025 విడుదల చేయడం చాలా మంచి పరిణామం అని శాసనమండలి సభ్యులు వంక రవీంద్ర నాథ్ అన్నారు. అక్టోబర్ 3 వ తేదీ శుక్రవారం ఖండవల్లి రవళి స్పిన్నర్స్ ఆవరణలో శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత ప్రత్యక శ్రద్ధ తీసుకుని వివాదాస్పదంగా ఉన్న జీవో ను వెంటనే నిలుపుదల చేయడం చాలా అభినందనీయమని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విషయం పై మంత్రికి లేఖ ద్వారా అభినందనలు తెలియజేసాను అని రవీంద్రనాథ్ అన్నారు. సంప్రదాయాలకు, చారిత్రక నేపథ్యాలకు సంబంధం లేకుండా, కుల నామకరణాలు మార్పుచేస్తే సమాజంలో అశాంతి పుట్టి, శాంతియుత వాతావరణంకి విఘాతం కలుగుతుందని రవీంద్ర నాథ్ అన్నారు.ఇప్పటికే రాయలసీమ ప్రాంతంలో బలిజ ( కాపు) వర్గాలలో అలజడి మొదలై అనేక మండలాలలో,జిల్లాలలో ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రాలు అందజేయడం జరిగింది.బలిజల అవేదన పూర్తి స్థాయిలో తగ్గడానికి , స్టేటస్కో లో ఉంచిన "గిరి బలిజ " పదాన్ని పూర్తిగా తొలగించడానికి తగిన చర్యలు తీసుకోవాలని రవీంద్ర నాథ్ కోరారు.

# కలెక్టరేట్‌లో మహాత్మా గాంధీ - లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



**– విలువలను ఆచరణలో చూపిన మహనీయులు**

**– జేసీ వై.మేఘ స్వరూప్**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** భారతదేశం గర్వించదగ్గ మహనీయులు మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి అని జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో మహాత్మా గాంధీ 156వ, లాల్ బహుదూర్ శాస్త్రి 121వ జయంతి వేడుకల సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జేసీ మేఘ స్వరూప్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ గారు సత్యం, అహింస, శాంతి వంటి విలువలను కేవలం బోధించడమే కాకుండా స్వయంగా తన జీవితంలో ఆచరించి చూపిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. స్వరాజ్యం కోసం ఆయన చేపట్టిన సత్యాగ్రహం, అహింసా ఉద్యమం ప్రపంచానికి ప్రేరణగా నిలిచిందన్నారు. లాల్ బహుదూర్ శాస్త్రి గారు సాధుస్వభావం, నిజాయితీ, దేశభక్తికి ప్రతీకగా నిలిచారని జేసీ గుర్తుచేశారు. "జై జవాన్ – జై కిసాన్" అనే నినాదంతో సైనికులు, రైతుల కృషిని గుర్తించి దేశం ముందుకు సాగే మార్గాన్ని చూపారని చెప్పారు. వారు చూపిన విలువలు, ఆచరణీయత ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తాయని జేసీ వివరించారు. అటువంటి ఇరువురి మహనీయులు పాటించిన వాటిలో ఒక్కటైన ఆచరణలో చూపినా మన జీవితం ధన్యం అయినట్లే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కే ఆర్ సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్. భాస్కర్ రెడ్డి, సీపీవో ఎల్. అప్పల కొండ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.ఎన్. జ్యోతి, కలెక్టరేట్ ఏవో ఆలీ, కోఆర్డినేషన్ సూపరింటెండెంట్ కుమార్, డీటీలుగా శాస్త్రి, పద్మావతి, కలెక్టరేట్ మరియు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రసాద్ ఆదిత్య మల్టీప్లెక్స్ భవన నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఏవీ అప్పారావు రోడ్డులో నూతనంగా నిర్మించబడిన ప్రసాద్ ఆదిత్య మల్టీప్లెక్స్ శుక్రవారం జిల్లా కలెక్టర్, కమిషనర్ (ఎఫ్ ఏ సి) కీర్తి చేకూరి పరిశీలించారు. ఈ సందర్భంగా భవనం ప్లాన్ ప్రకారం నిర్మించబడిందో లేదో, భవన నిర్మాణ నాణ్యత, భద్రతా ప్రమాణాలు పాటించబడుతున్నాయో అని సమగ్రంగా తనిఖీ చేశారు. అందరికి భద్రత, భవన నిర్మాణ స్థిరత్వం, ఇతర అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కఠిన సూచనలు చేశారు. భవనానికి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ చేసే ముందు అన్ని నియమాలు, నిబంధనలు పూర్తిగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్శనలో సిటీ ప్లానర్ జి. కోటయ్య, సీపీఓ (రుడా) జీ.వీ.ఎస్.ఎన్. మూర్తి, మరియు ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి ఒకరికి తీవ్ర గాయాలు




**పెరవలి, మేజర్ న్యూస్ :** నల్లాకులవారిపాలెం గ్రామం వద్ద అక్టోబర్ 2 వ తేదీ రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మరణించగా ఒక వ్యక్తి తీవ్ర గాయాలతో తణుకు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు అని పెరవలే ఎస్సై ఎం వెంకటేశ్వరావు మేజర్ న్యూస్‌కు తెలియజేశారు. ఖండవల్లి గ్రామానికి చెందిన కంతేటి పోసియ్య, వయస్సు: 29 మరియు అతని స్నేహితులు అయిన బొంతు వేంకటేశ్వర రావు, వయస్సు. 34, ఇంజెటి ఇస్సాకు, వయస్సు: 49 అనువార్లు అక్టోబర్ 2వ తేదీన సాయంత్రం ఖండవల్లి సెంటర్ కి వెళ్ళి తరువాత తణుకు వెళ్లుటకు మోటార్ సైకిల్ పై వెళుతుండగా నల్లకులవారిపాలెం సెంటర్‌కు వచ్చేసరికి, వారు ఖండవల్లి వెళ్లుటకు యు టర్న్ తీసుకొనుచుండగా రావులపాలెం నుండి తణుకు వైపు పోవు ఇన్నోవా కారు అతివేగముగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వచ్చి మోటార్ సైకిల్ గుద్దగా కంతేటి పోసియ్య మరియు ఇంజెటి ఇస్సాకు అక్కడికక్కడే చనిపోయినట్లు బొంతు వేంకటేశ్వర రావు హాస్పిటల్‌లో జాయిన్ చేసినట్లు మృతుడు పోసియ్య భార్య అయిన కనక దుర్గ పిర్యాదుపై పెరవలి ఎస్.ఐ యం. వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మండలంలో డ్రోన్ కెమెరాతో పోలీసులు పెట్రోలింగ్ మరియు నిఘా



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలంలో పలు ప్రాంతాలలో డోన్ కెమెరాతో పెట్రోలింగ్ మరియు పరిసరాల మీద నగా నిర్వహిస్తున్నట్లు కే శ్రీనివాస్ తెలిపారు. దానిలో భాగంగా శుక్రవారం మండల పరిధి రామేశ్వరంపేట ఏడిపి రోడ్ ఇంజనీరింగ్ కళాశాల పరిసరాలలో, గర్ల్స్ హాస్టల్ మరియు మండల పరిధి మురారి 16 నెంబర్ జాతీయ రహదారి పక్కన ఉన్న దాబా హెూటల్స్ వద్ద డ్రోన్ కెమెరాతో పెట్రోలింగ్, మరియు పరిసరాల మీద నిఘా పెట్టినట్లు సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ తెలిపారు. ఈయనతో పాటు గండేపల్లి ఎస్సై శివ నాగ బాబు మరియు పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ఎస్టీ (ఎరుకల)లపై దాడి చేసిన అగ్రవర్ణాలకు చెందిన దోషులను అరెస్టు చేయాలి -కర్నాకుల



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** రంగవల్లి నగర్ కాలనీలోకి అక్రమంగా చొరబడి, ఏరుకల కులానికి చెందిన వారిపై దాడి చేసి, కులం పేరుతో దూషిస్తూ, కొట్టి, చిత్రహింసలు పెట్టిన అగ్రవర్ణాలకు చెందిన వారిని అరెస్టు చేయాలని, ఏకపక్షంగా వ్యవహరించిన పోలీసులపై న్యాయవిచారణ చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జగ్గంపేట ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం మండల తహశీల్దార్ మరియు మెజిస్ట్రేట్ కీ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ రంగవల్లి నగర్ కాలనీ , ఎస్టి ఎరుకల కులానికి చెందిన దేగల రాంబాబు, దేగల నాగేశ్వరరావు, దేగల దుర్గలు కూలి నాలి చేసుకుని జీవిస్తుంటారని, ఎటువంటి నిర్ధారణ లేకుండా దొంగతనం నెపంతో రామవరం గ్రామం అగ్రవర్ణాలకు చెందిన అడబాల సాయి, అడబాల అయ్యప్ప, దివిటీల శివ, ముమ్మిడివరపు వీర వెంకటరమణ, అడబాల పవన్ అనే వ్యక్తులు అర్ధరాత్రి పదిన్నర సమయంలో రామవరం శివారు రంగవల్లి నగర్‌లో అక్రమంగా చొరబడి, దౌర్జన్యంగా ఎరుకల కులానికి చెందిన కుటుంబాలపై దాడి చేశారన్నారు, కులం పేరుతో దూషిస్తూ మహిళలని కూడా చూడకుండా కొట్టి , చిన్నపిల్లలను భయభ్రాంతులను చేసి, ఆడపిల్లలను అసభ్యకరంగా మాట్లాడుతూ దాడి చేశారన్నారు. దేగల రాంబాబు, దేగల నాగేశ్వరరావు, దేగల దుర్గను కాలర్ పట్టుకుని ఈడ్చుకుంటూ రామవరంలోని ముమ్మడివరపు వెంకటరమణ ఇంటి దగ్గరకు తీసుకెళ్లి తీవ్రంగా కొట్టారన్నారు. అనంతరం పోలీసులను పిలిపించుకుని, పోలీసులతోపాటు స్టేషన్కు తీసుకొచ్చారన్నారు. పోలీసులు ఎటువంటి ప్రాథమిక ఎంక్వయిరీ చేయకుండా ఏకపక్షంగా వ్యవహరించి, ముగ్గురును కొట్టీ, నేరం ఒప్పుకోమని బలవంతం చేశారన్నారు. నైట్ అంతా స్టేషన్లో బంధించి భయభ్రాంతులు చేశారని అన్నారు.

దీనిపై మండల మెజిస్ట్రేట్ తహసిల్దార్ న్యాయ విచారణ చేపట్టి, ఎస్టీల పై దాడులు చేసిన అగ్రవర్ణ దోషులను తక్షణమే అరెస్టు చేయాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి,ఎస్టీలకు రక్షణ కల్పించి, న్యాయం చేయాలని మండల మెజిస్ట్రేట్కు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వి. రాజబాబు, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) నాయకులు రమ ఆర్. దుర్గాదేవి, భద్రాది సోమరాజు తదితరులు నాయకత్వం వహించారు. బాధితులు, బాధితుల బంధువులు సన్నిహితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సౌత్ జోన్ ఇంటర్ ఓ - 2025కు ఆదిత్య జట్టు

**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ: ఈ అక్టోబర్ 4 నుంచి 7 వరకూ రాణి చెన్నమ్మ యూనివర్సిటీ, కర్ణాటకలో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ మెన్ టోర్నమెంట్ - 2025లో పాల్గొనేందుకు ఆదిత్య యూనివర్సిటీ తరపున కబడ్డీ జట్టు పయనమై వెళ్లినట్టు డిప్యూటీ ప్రో ఛాన్సెలర్ డా.ఎమ్ శ్రీనివాసరెడ్డి తెలిపారు.అలాగే సౌత్ జోన్ కి సెలెక్ట్ అయ్యి టోర్నమెంట్‌లో పాల్గొనే టీం అత్యుత్తమ స్థాయిలో ప్రతిభ కనబరిచి విజయంతో తిరిగిరావాలని ఆకాంక్షిస్తూ టీమ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రో వైస్ ఛాన్సెలర్ డా.ఏ రమేష్, డీన్ డా. డి కిషోర్, వ్యాయామ విద్య విభాగధిపతి డా.ఎన్ రవి పాల్గొనటం జరిగింది.




# జిల్లాలో 11,915 మంది ఆటో డ్రైవర్లకు రూ.17 కోట్ల 87 లక్షల ఆర్థిక సహాయం

**- జిల్లా రవాణా అధికారి ఆర్.సురేష్**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఆటో డ్రైవర్లు సేవలో" పథకం కింద తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 11,915 మంది ఆటో డ్రైవర్లు లబ్ధి పొందనున్నారని జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఒక్కో ఆటో డ్రైవర్‌కు రూ.15,000 చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయబడుతూ, మొత్తం రూ.17,87,25,000 మేర ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి నుంచి ప్రారంభించి ఆటో డ్రైవర్లు ఖాతాలో జమ చెయ్యడం జరుగుతోందని వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లా స్థాయి కార్యక్రమం నిడదవోలు మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఉదయం నిర్వహిస్తున్నట్లు, ముఖ్య అతిథులుగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.

**-మండలాల వారీగా లబ్ధిదారులు:**

సీతానాగరం 326 మంది (రూ.48,90,000), కొరుకొండ 655 మంది (రూ.98,25,000), రాజానగరం 881 మంది (రూ.1,32,15,000), గోకవరం 434 మంది (రూ.65,10,000), రాజమహేంద్రవరం రూరల్ 2011 మంది (రూ.3,01,65,000), కడియం 479 మంది (రూ.71,85,000), రాజమహేంద్రవరం అర్బన్ 2574 మంది (రూ.3,86,10,000), రంగంపేట 330 మంది (రూ.49,50,000), అనపార్థి 181 మంది (రూ.27,15,000), బిక్కవోలు 230 మంది (రూ.34,50,000), కోవ్వూరు 717 మంది (రూ.1,07,55,000), చగల్లు 339 మంది (రూ.50,85,000), తాళ్లపూడి 280 మంది (రూ.42,00,000), నిడదవోలు 640 మంది (రూ.96,00,000), ఉండ్రాజవరం 440 మంది (రూ.66,00,000), పెరవలి 413 మంది (రూ.61,95,000), దేవరపల్లి 393 మంది (రూ.58,95,000), గోపాలపురం 333 మంది (రూ.49,95,000), నల్లజర్ల 259 మంది (రూ.38,85,000).

**-నియోజకవర్గాల వారీగా లబ్ధిదారులు:**

రాజానగరం నియోజకవర్గం 1862 మంది (రూ.2,79,30,000), జగ్గంపేట (గోకవరం మండలం) 434 మంది (రూ.65,10,000), రాజమహేంద్రవరం రూరల్ 2490 మంది (రూ.3,73,50,000), రాజమహేంద్రవరం అర్బన్ 2574 మంది (రూ.3,86,10,000), అనపార్థి 741 మంది (రూ.1,11,15,000), కోవ్వూరు 1336 మంది (రూ.2,00,40,000), నిడదవోలు 1493 మంది (రూ.2,23,95,000), గోపాలపురం 985 మంది (రూ.1,47,75,000).

## వాడపల్లి వెంకన్న బ్రహ్మోత్సవాలకు పందిరి రాట

**- కనకదుర్గమ్మ అమ్మవారికి చీర సారె సమర్పణ**
**- మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత**





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** 10 నుండి 18 వరకు జరగనున్న కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా పందిరి రాట కార్యక్రమాన్ని అర్చక బృందం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ ముదునూరి వెంకట్ రాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా రాష్ట్ర కార్మిక, బాయిలర్లు, ఐ ఎమ్.ఎస్. శాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్ కి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను చైర్మన్, డిప్యూటీ కమీషనర్ అందజేశారు. ఆలయానికి వెళ్లే మార్గంలో కొలువుదీరి యున్న కనకదుర్గ అమ్మవారికి దసరా సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయం తరపున చైర్మన్, డిప్యూటీ కమిషనర్, ఆలయ అర్చకులు గురువారం చీర సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక వాడలో ఒక అవగాహన కార్యక్రమం




కాకినాడ, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (జీఎస్టీ)ని తగ్గిస్తూ ఇటీవల సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే కేంద్రం జీఎస్టీ శ్లాబులను ఎత్తేయడం, కొన్ని వస్తువులపై ట్యాక్స్ తగ్గించడం వల్ల దేశ ప్రజలకు భారీగా ప్రయోజనం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చేకూరే ప్రయోజనాలను, ఆర్థికంగా వచ్చే లాభాలను సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరుతో పరిశ్రమలశాఖ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర వాణిజ్య పన్నులశాఖ వారు సర్పవరంలోనీ ఆటోనగర్ పారిశ్రామిక వాడలో ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్.గణపతి మాట్లాడుతూ ఇప్పటివరకు 4 జీఎస్టీ శ్లాబులు ఉండగా అందులో రెండు శ్లాబులను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి రెండు శ్లాబులకే పరిమితం చేయడం వలన ప్రజలకు చేకూరే ప్రయోజనాలను, ఆర్థిక లాభాలను వివరించారు. ఈ సమావేశములో వాణిజ్య పన్నులశాఖ, కాకినాడ డిప్యూటీ కమిషనర్ శ్రీమతి పద్మావతి గారు మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమము ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ నెల 19వ తేదీ వరకు 65 వేల సమావేశాలు, కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వము వారు నిర్ణయించారు అని వ్యవసాయం, ఎంఎస్ఎంఈలు, చేనేత ఉత్పత్తులు, ఆక్వా, విద్యారంగం, బీమా, ఎలక్ట్రానిక్స్, ఈ కామర్స్, భవన నిర్మాణ రంగం, టూరిజం, ఆతిథ్య రంగం, రవాణా,లాజిస్టిక్స్, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్, ఆటో మొబైల్స్, తదితర అంశాలపై రంగాల వారీగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశములో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎ.రమణారెడ్డి, డిప్యూటీ జోనల్ మేనేజర్ శ్రీమతి పద్మజ, పరిశ్రమల శాఖ మరియు వాణిజ్య పన్నుల శాఖ సిబ్బంది మరియు వివిధ అసోసియేషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# దశమి వేడుకలలో పాల్గొన్న భక్తులు

– అసిస్టెంట్ కమీషనర్ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో భక్తులకు దర్శనం ఏర్పాట్లు
– భజన కళాకారులకు సన్మానం



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారు ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా దేవి శరన్నవరాత్రులు దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. గురువారం పదకొండవ రోజు శ్రీ అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవార్కి బంగారు వెండి పుష్పార్చన, పంచామృతాభిషేకం, పార్దివేశ్వ రునికి అభిషేకం నిర్వహించారు. అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో భక్తులకు, భవానీలకు దర్శనం ఏర్పాట్లు చేయడం జరిగింది. దీనిలో భాగంగా పదకొండవ రోజు పెద్దాపురం మండలం తూర్పుపాకలు గ్రామానికి చెందిన శ్రీ వినాయక సీతారామాంజనేయ బాలభక్త భజన సమాజం, రాసంశెట్టి వెంకన్న బృందం, శ్రీ విఘేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భజన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ, భజన బృందం గురువులు ఎలిశెట్టి కామరాజు (జమ్మి, భజన గురువులు), వెంకటలక్ష్మీ దంపతులను శాలువతో సత్కరించి, అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్ర ప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది ఎస్.వెంకటరమణ, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ, శ్రీ విఘేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు యదవిల్లి సూర్యచక్రం, ఇనుగంటి రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ పచ్చిపాల ప్రసాదరావు, గౌరవాధ్యక్షులు పోతుల వీరన్న చౌదరి, డైరెక్టర్లు కోడిగుడ్డు పూర్ణదేవి, పసుపులేటి చంటమ్మ, ఖండవిల్లి వాసు, కంపర వీరబాబు, కవిశేఖర నీలం శ్రీను, అర్జపు వీరబాబు, సత్తిబాబు, డి.సత్యనారాయణ, భజన సమాజం సభ్యులు, భక్తులు, తదితరులు ఉన్నారు. అనంతరం దేవస్థాన ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

## పెద్ద ఎత్తున పొలంబడి కార్యక్రమం



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : నల్లజర్ల మండలం నబీపేట గ్రామంలో "సూపర్ జి ఎస్ టి – సూపర్ సేవింగ్స్"లో భాగంగా నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంజూరు చేసిన వరి కోత యంత్రాలు, పురుగుమందు పిచికారి డ్రోన్లను ఆయన ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు మాట్లాడుతూ, సూపర్ జి ఎస్ టి – సూపర్ సేవింగ్స్ పథకం అమలు ద్వారా దేశ ప్రజలకు ప్రత్యక్షంగా లాభం కలుగుతోందని తెలిపారు. రైతులు, వ్యాపారులు, సాధారణ ప్రజలకు పారదర్శక ధరలు లభించడంతో పాటు, ప్రభుత్వ ఆదాయాలు అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించబడతాయని చెప్పారు. వ్యవసాయ యంత్రాలు, డ్రోన్ సాంకేతికత రైతుల శ్రమను తగ్గించడమే కాకుండా, పంట దిగుబడులు పెంచుతాయని వివరించారు. అదే విధంగా, ఈ పథకం ద్వారా వినియోగదారులు తక్కువ ధరల్లో సరుకులు పొందడం, వ్యాపారులకు పన్నుల సరళీకరణ, రైతులకు ఉత్పత్తి వ్యయ తగ్గింపు వంటి ప్రయోజనాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ జవాబుదారీతనం కలిగి, నిజాయితీగా పన్నులు చెల్లించి, స్థానిక ఉత్పత్తులను వినియోగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారీగా రైతులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట





యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ : కొత్తపల్లి గ్రామం బ్రహ్మల వీధిలో గురువారం ఉదయం నూతనంగా శ్రీ ప్రసన్న రామ అభయ ఆంజనేయస్వామి విగ్రహం ప్రతిష్టించారు. 2017 సంవత్సరం నుండి ఉన్న పాత ఆంజనేయస్వామి విగ్రహాన్ని సముద్రంలో వతకు చేర్చి, అనంతరం నూతన ఆంజనేయస్వామి విగ్రహాన్ని హోమంతో ప్రతిష్ఠించారు. అనంతరం భారీ అన్న సంతర్పణ కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవార్కి ప్రత్యేక అలంకరణ

– అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారు ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా దేవి శరన్నవరాత్రులు దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో జరుగుతు న్నాయి. గురువారం పదకొండవ రోజు శ్రీ అమ్మవారు శ్రీశ్రీ రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా అమ్మవార్కి పార్దివేశ్వరునికి పంచామృతాభిషేకం, దేవస్థాన వేదపండితులు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కుంకుమ పూజలలో భక్తులు పాల్గొన్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేక అలంకరణ కాబోలు శెనగలు దండతో అమ్మవారిని అలంకరించడం జరిగింది.

అనంతరం శమీ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని భక్తులే కాకుండా సుదూర ప్రాంతాల నుండి భవాని భక్తులు, మహిళా భక్తులు, వందలాది సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ చేతుల మీదుగా ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్ర ప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది ఎస్.వెంకటరమణ, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ, పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గ మాత అమ్మవారి ఊరేగింపు

– అమ్మవారి వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు



ఎటపాక, మేజర్ న్యూస్ : దసరా ఉత్స వాల్లో భాగంగా అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం తోటపల్లి గ్రామంలో జై మాత యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గ దేవి ఊరేగింపు, అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం రాత్రి తోటపల్లి, సీతాపురం ప్రధాన రహ దారిపై సాగిన ఊరేగింపులో చిన్నారులు వేసిన దుర్గాదేవి వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాక్షాత్తు అమ్మ వారి దర్శన భాగ్యం అయినట్లు కనిపించింది. రథయాత్రలో భక్తులు భారీఎత్తున పాల్గొన్నారు. జై దుర్గా మాత అంటూ... నినాదాలు చేస్తూ, డీజే శబ్దాలతో నృత్యం చేస్తూ యువత ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జయవరపు ఋషీంద్ర, దుద్దుకూరి సతీష్, నలజాల రాకేష్, వంశీ, కడియాల వెంకట్, వల్లభనేని చందూ తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్‌టి సంస్కరణలు - ఆర్థిక వ్యవస్థలో నూతన అధ్యాయం



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : భారతదేశ చరిత్రలో జి ఎస్ టి సంస్కరణలు నూతన అధ్యాయం వైపు అడుగులు వేస్తున్నాయని అన్నారు. జి ఎస్ టి 2.0 – సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్స్ రూపంలో వ్యాపార సౌలభ్యం, వినియోగదారుల రక్షణ, పారదర్శకతను మరింతగా పెంపొందించడం జరుగుతోందని జిల్లా వాణిజ్య పన్నుల జాయింట్ కమిషనర్ బి. సుధాకర్ గారు తెలిపారు. ఈ కార్యక్రమం రాజమహేంద్రవరం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని ప్రైవేట్ సమావేశ మందిరంలో (షెల్టాన్ ) శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జె సి వాణిజ్య పన్నుల శాఖ బి సుధాకర్ మాట్లాడుతూ, 2019 –20లో కోవిడ్ మహమ్మారి తరువాత వ్యాపారుల ప్రవర్తన విధానంలో, వినియోగదారుల దృక్పథంలో విపరీతమైన మార్పులు చోటు చేసుకున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తూ, జి ఎస్ టి సూపర్ సేవింగ్స్ ద్వారా ధరల నియంత్రణలోనూ, పారిశ్రామిక అభివృద్ధిలోనూ విశేష ఫలితాలను సాధిస్తున్నదని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన అనేక కంపెనీలు దేశంలో యూనిట్లు ఏర్పాటు చేయడం, స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యం పెరగడం ఈ మార్పుల దిశగా సూచికలని పేర్కొన్నారు.
అదే విధంగా వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు "ఒక కుటుంబం హ ఒక పారిశ్రామిక వేత్త " దిశగా ముందుకు సాగాలని, నిజాయితీగా పన్నులు చెల్లించడం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. జి ఎస్ టి రిటర్న్ ఫైలింగ్‌లో చేపట్టిన సంస్కరణలు పారదర్శకతకు దోహదం చేస్తున్నాయని, డిజిటల్ విధానంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కేటగిరీల వ్యాపారులు, డీలర్లు పాల్గొన్నారు.

## వెంకన్న నిత్య అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్య అన్నదాన పథకానికి శుక్రవారం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం బోట్లకుంట కు చెందిన జొన్నలగడ్డ నరసింహారావు, రమాదేవి దంపతులు, కుటుంబ సభ్యులు రూ.లక్ష విరాళాన్ని అందించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. దాతలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సూపరింటెంట్ రాంబాబు స్వామివారి చిత్రపటం అందించారు.